క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రో చాన్సలర్ సతీష్‌రెడ్డి

గండేపల్లి: విద్యార్థులు రక్షా బంధన్ పర్వదినం నుంచి తమ సోదరుల పేరిట మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆదిత్య యూనివర్సిటీ ప్రో చాన్సలర్ ఎన్. సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వృక్షాబంధన్‌కు ప్రాధాన్యం ఇచ్చి ప్రకృతిని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రో చాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ ఎంబీ శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్స్ ఎస్.రమాశ్రీ, ఆదిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



గాంధారమ్మతల్లికి పూజలు చేస్తున్న భక్తులు

ఏలేశ్వరం: పట్టణంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే గాంధారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక ఏలేరు ప్రాజెక్టు సమీపంలో దాతల సహకారంతో అమ్మవారి ఆలయం నిర్మించారు. పట్టణానికి చెందిన కోరాడ వీర్రాజు ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు అలమండ దుర్గావెంకటప్రసాద్, సూర్యనారాయణమ్మ దంపతుల చేతుల మీదుగా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

కోటనందూరు: మండలంలోని కాకరాపల్లి కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రంగులు, విద్యుద్దీపాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేదపండితులు అమ్మవారికి చండీసప్తసతి హోమం, పంచామృతాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి దుర్గమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు.

వరలక్ష్మీ నమోస్తుతే..

- భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతాలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- అమ్మవారికి విశేష పూజలు



తుని చిట్టూరి మెట్రోలో పసుపు కొమ్ముల అలంకరణలో వరమహాలక్ష్మీదేవి



రౌతులపూడి కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



ఏలేశ్వరంలో కనకదుర్గమ్మకు పూజలు చేస్తున్న మహిళలు



ఎస్.అన్నవరంలో మట్టిగాజుల అలంకరణలో నూకాలమ్మ తల్లి

ఏలేశ్వరం/తునిరూరల్/రౌతులపూడి/ప్రత్తిపాడు/తొండంగి/కిర్లంపూడి/గండేపల్లి/కోటనందూరు/గోకవరం: మహిళలకు అత్యంత ప్రీతికరమైన వరలక్ష్మీదేవి వ్రతాలు శుక్రవారం తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో జరిగాయి. మహిళలు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి నూతనవస్త్రాలు ధరించారు. వరలక్ష్మీదేవి అమ్మవారి చిత్రపటాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రకాల పిండి వంటలతో పాటు చీర, రవికె, బంగారం రూపు, అమ్మవారికి నైవేద్యం పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ముత్తయిదవులకు వాయనాలు ఇచ్చారు. కోరిన కోర్కెలు తీరాలని, అష్టైశ్వర్యాలతో తూలతూగాలని, కలకాలం ముత్తయిదవులుగా జీవించాలని మహిళలు మొక్కుకున్నారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, నర్సీపట్నం రోడ్డు, తోట వీధి, దిబ్బలపాలెం తదితర ప్రాంతాల్లోని దుర్గమ్మ ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో..

తుని కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో వేదపండితులు, వేద విద్యార్థులు రాజరాజేశ్వరి అమ్మవారిని వరలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. తుని శ్రీప్రకాష్ చిట్టూరి మెట్రో వద్ద వైకుంఠ నారాయణ సమేత వరమహాలక్ష్మీదేవి ఆలయంలో అమ్మవారిని విశేషంగా పసుపు కొమ్ములతో అలంకరించి భక్తులకు దర్శనాలు కల్పించారు. ఎస్.అన్నవరంలో నూకాలమ్మను వేలాది మట్టిగాజులతో విశేషంగా అలంకరించారు. వి.కొత్తూరు అష్టలక్ష్మీదేవి ఆలయంలో మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించి, పూజలు చేశారు. తుని పట్టణం, మండల పరిధిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. కోటనందూరు మండలంలోనూ వరలక్ష్మీవ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

రౌతులపూడి మండలంలో..

వరలక్ష్మీ వ్రతాలను పురస్కరించుకుని గ్రామాల్లో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. రౌతులపూడి సినిమా సెంటర్లో వేంచేసిన కనకదుర్గమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు అష్టలక్ష్మీఅమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రత్తిపాడు, తొండంగి మండలాల్లో.

ప్రత్తిపాడులోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి పంచాయతన క్షేత్రం, బైపాస్ రోడ్డులోని దుర్గమ్మ ఆలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అభయ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలూరు, చినశంకర్లపూడి, పెదశంకర్లపూడి, లంపకలోవ తదితర గ్రామాల్లోని దుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో విశేష పూజలు, అర్చనలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొండంగి మండలం రావికంపాడు మహిషాసురమర్దిని ఆలయంలో పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. గోపాలపట్నంలో నేరేళ్లమ్మ, దుర్గామాత, కొమ్మనాపల్లి, శృంగవృక్షం, ఎ.కొత్తపల్లి, ఒంటిమామిడి దుర్గామాత ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వరలక్ష్మీదేవిగా దేవీచౌక్ కనకదుర్గమ్మ

శ్రావణ మాసంలోని మూడో శుక్రవారం కావడంతో గోకవరంలో ప్రసిద్ధిగాంచిన దేవీచౌక్ ఆలయంలో కనకదుర్గమ్మ భక్తులకు వరలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ అమ్మవారిని వెండి, బంగారు ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. ఆలయాన్ని పూలమాలలతో తీర్చిదిద్దారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ముద్రగడ త్వరగా కోలుకోవాలని పూజలు



కత్తిపూడి కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

శంఖవరం: వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకోవాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అడపా సోమేష్ ఆధ్వర్యంలో కత్తిపూడి కనకదుర్గమ్మ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జీలకర్ర వీష్ణు, చల్లా సత్య ప్రసాద్, చప్పా రాంబాబు, జీలకర్ర లక్ష్మణరావు, తుపాటి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ కిర్లంపూడిలోని సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో శుక్రవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ కాపరి ఐషాలెంరాజు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ధర్మవరంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మురళీకృష్ణంరాజు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన కేదారి శేఖర్ తల్లి మంగ ఇటీవల చేతికి ఆపరేషన్ చేయించుకున్నారు. కాగా వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు శుక్రవారం ఆమెను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, దొడ్డిపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన



జి.కొత్తపల్లిలో బీమాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న స్టేట్‌బ్యాంక్ మేనేజర్ మనోజ్

శంఖవరం: ప్రమాదాల బారిన పడిన కుటుంబాలకు బీమా సొమ్ము మాత్రమే అండగా నిలుస్తుందని స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి.సాయిమనోజ్ అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లిలో శుక్రవారం పీఎంజేజేబీవై, పిఎంఎస్‌బీవై పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పీఎంజేజేబీవై బీమా సంవత్సరానికి రూ.20, పీఎంఎస్‌బీవై బీమా సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే సహజ మరణం తరువాత రూ.2 లక్షలు నామినికి వర్తిస్తాయని సూచించారు. ఇప్పటికే బీమా చేయించుకుని మరణించిన వారికి స్టేట్ బ్యాంక్ ద్వారా అందించామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఈగల అప్పారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..

తుని రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తుని నియోజకవర్గంలో వివిధ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

తుని పట్టణంలో..

వైఎస్సార్ సీపీ యూత్ వింగ్ అధ్యక్షుడిగా మర్ర రవికుమార్ దాస్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా చింతల సునీత, రైతు విభాగం అధ్యక్షుడిగా ఇళ్ల శ్రీను, బీసీ సెల్ సుర్ల శ్రీను, ఎస్సీ సెల్ కర్రి సత్య జగదీష్, ఎస్టీ సెల్ పసుపులేటి లోవరాజు, మైనార్టీ సెల్ ఎస్కే సలీమ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఐ.సురేష్, విద్యార్థి విభాగం ముప్పెన సాయి, పంచాయతీ రాజ్ వింగ్ ఎ.వీరబాబు, మున్సిపల్ వింగ్ కాసే కపిల్, ఆర్టీఐ వింగ్ కటకం లక్ష్మణరావు, వలంటీర్ వింగ్ బొంద్రు వెంకటరమణ యాదవ్, వీవర్స్ వింగ్ తంగేళ్ల శ్రీను, వాణిజ్య విభాగం పచ్చిగోళ్ల అప్పలరాజు, వైఎస్సార్ టీయూసీ కొప్పిరెడ్డి సత్తిబాబు, అంగన్‌వాడీ వింగ్ కొరుప్రోలు మంగ, కల్చరల్ వింగ్ బీశెట్టి వాసు, సోషల్ మీడియా విభాగం వెలుగుండి జార్జ్‌కిరణ్, దివ్యాంగుల విభాగం జనపురెడ్డి కోటేశ్వరరావు, పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడిగా శిల్పరశెట్టి జగన్‌మోహన్ నియమితులయ్యారు.

తుని మండలంలో..

యూత్ వింగ్ అధ్యక్షుడిగా లంక సత్తిబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా గింజాల సుబ్రహ్మణ్యేశ్వరీదేవి, రైతు విభాగం అధ్యక్షుడిగా పడగాలోవరాజు, బీసీ సెల్ అత్తి అప్పన్న, ఎస్సీ సెల్ దడాల గంగాధర్, ఎస్టీ సెల్ పిల్ల లోవరాజు, మైనార్టీ సెల్ షేక్ మహబూబ్ సుభానీ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ కనికెళ్ల జోస్‌వాముళ్ల, విద్యార్థి విభాగం చోడిశెట్టి దుర్గబాబు, పంచాయతీరాజ్ వింగ్ కుర్ర పుల్లయ్య, ఆర్టీఐ వింగ్ అన్నంరెడ్డి శ్రీనివాసరావు, వలంటీర్ వింగ్ శెట్టి మహేష్, వీవర్స్ వింగ్ బలపాటి సోమరాజు, వాణిజ్య విభాగం పరవాడ లోవరాజు, వైఎస్సార్ టీయూసీ కోనా రామకృష్ణ, అంగన్‌వాడీ విభాగం పేరూరి కాంతం, కల్చరల్ వింగ్ చింతల నూకరాజు, సోషల్ మీడియా వింగ్ చింతంనీడి గణేష్, దివ్యాంగుల విభాగం లోకవరపు చిన్నయ్యదొర, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా రాయవరపు నాగేంద్ర నియమితులయ్యారు.

కోటనందూరు మండలంలో...

యూత్ వింగ్ అధ్యక్షుడిగా బంగారు బ్రహ్మనాయుడు, మహిళ విభాగం అధ్యక్షురాలిగా కాపారపు రత్నకుమారి, రైతు విభాగం అధ్యక్షుడిగా సిమ్మలపూడి నాగేశ్వరరావు, బీసీ సెల్ రెడ్డి స్వామినాయుడు, ఎస్సీ సెల్ బండి నానిబాబు, ఎస్టీ సెల్ పిట్టం విజయకుమార్, మైనార్టీ సెల్ షేక్ సత్తార్ బాబు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ బర్ల సంతోష్ కుమార్, విద్యార్థి విభాగం పల్లి శ్రీను, పంచాయతీ రాజ్ వింగ్ మిరియాల అప్పారావు, ఆర్టీఐ వింగ్ చింతకాయల యరకన్నపాత్రుడు, వాలంటీర్ వింగ్ ఈగల రాజు, వివర్స్ వింగ్ పసగడుగుల గోపి, వాణిజ్య విభాగం అంకిరెడ్డి రాంబాబు, వైఎస్సార్ టీయూసీ ఆళ్ల గంగాధర్, అంగన్‌వాడీ వింగ్ నిమ్మడి సీతారామలక్ష్మి, కల్చరల్ వింగ్ సుర్ల రమణమ్మ, సోషల్ మీడియా వింగ్ మామిడి కృష్ణ, దివ్యాంగుల విభాగం తెట్టుబండి ఏసు, పబ్లిసిటి వింగ్ అధ్యక్షుడిగా దార్ల సూర్యచంద్రను నియమించారు.

తొండంగి మండలంలో..

యూత్ వింగ్ అధ్యక్షుడిగా పప్పల వీర వెంకట రమణమూర్తి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా వి.వెంకటలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షుడిగా గోసుల సత్యనారాయణ, బీసీ సెల్ యాదాల గోపి, ఎస్సీ సెల్ దడాల సూరిబాబు, ఎస్టీ సెల్ నేదనూరి లోవరాజు, మైనార్టీ సెల్ షేక్ వల్లీ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ బండి పోలరాజు, విద్యార్థి విభాగం సురదా నాని, పంచాయతీ రాజ్ వింగ్ మాకినీడి సురేష్, ఆర్టీఐ వింగ్ వీసం రామకృష్ణ, వలంటీర్ వింగ్ పి.గోపి, వీవర్స్ వింగ్ చుక్కల సత్యనారాయణ, వాణిజ్య విభాగం చీకట్ల చక్రరావు, వైఎస్సార్‌టీయుసీ నడిపల్లి రాజ్‌కుమార్, అంగన్‌వాడీ వింగ్ బత్తిన సుజాత, కల్చరల్ వింగ్ పులుగు సింహాచలం, సోషల్ మీడియా వింగ్ పిక్కి పోలరాజు, దివ్యాంగుల విభాగం పెదపాటి శివ, పబ్లిసిటీ వింగ్ ఎలిశెట్టి రాజేష్ నియమితులయ్యారు.

జగ్గంపేట నియోజకవర్గంలో...

గోకవరం: జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గోకవరం, జగ్గంపేట మండలాలకు పలు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

గోకవరం మండలం

యూత్ వింగ్ అధ్యక్షుడిగా బొర్రా శేఖర్, రైతు విభాగం కొల్లాటి రామకృష్ణ, బీసీ సెల్ జాజుల ప్రసాద్, ఎస్సీసెల్ బిజ్జి రాజు, ఎస్టీ సెల్ సులోజు శివకుమార్, మైనార్టీ సెల్ ఎస్కే నాగూర్‌వల్లీబాబా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అల్లాడ ఇమ్మానుయేలు, స్టూడెంట్ వింగ్ కోసిన అరుణకుమార్, పంచాయతీ రాజ్ వింగ్ దాసరి నాగవిష్ణు, ఆర్‌టీఐ వింగ్ పాటి అప్పలరాజు, వలంటీర్స్ వింగ్ అధికారి నాగేశ్వరరావు, వీవర్స్ వింగ్ దొడ్డి లోవరాజు, వాణిజ్య విభాగం కనిశెట్టి నాగేషు, వైఎస్సార్ టీయూసీ వల్లేపల్లి శ్రీను, అంగన్‌వాడీ వింగ్ పాలిక ధనలక్ష్మి, కల్చర్ వింగ్ యండమూరి శ్రీనివాస్, సోషల్ మీడియా వింగ్ అల్లాడి సింహాచలం, పబ్లిసిటీ వింగ్ గోరుమశ్ల చిట్టిబాబు, ఇంటెలెక్చువల్స్ ఫోరం అధ్యక్షుడిగా బద్దిరెడ్డి నాగవెంకటేశ్వరరావులను నియమించారు.

జగ్గంపేట మండలం

యూత్ వింగ్ అధ్యక్షుడిగా పడాల రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా గెద్దం నాగేశ్వరి, రైతు విభాగం గుర్రాల రాంబాబు, బీసీ సెల్ కన్నుటి శ్రీను, ఎస్సీ సెల్ బొండు అమృతరావు, ఎస్టీ సెల్ నాగులపల్లి దుర్గ, మైనార్టీ ఎస్కే సత్తర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ బొద్దిరెడ్డి రాజేష్, స్టూడెంట్ వింగ్ మండపాక రవికుమార్, పంచాయతీరాజ్ వింగ్ తిరుమలరాజు రామకృష్ణంరాజు, వలంటీర్స్ వింగ్ సరకణం అచ్చిరాజు, వీవర్స్ వింగ్ బొండుపల్లి గౌరీసత్యప్రసాద్, వాణిజ్య విభాగం దేవర రామకృష్ణ, వైఎస్సార్ టీయూసీ ముమ్మన సత్యనారాయణ, అంగన్‌వాడీ వింగ్ లక్కోజు నూకరాజు, కల్చర్ వింగ్ కోన బాబూరావు, సోషల్ మీడియా వింగ్ గంధి సీతారాముడు, దివ్యాంగుల విభాగం తండు శివ, పబ్లిసిటీ వింగ్ కోట జోగినాయుడు, ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడిగా వర గంగాధరలు నియమితులయ్యారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా



ఏలేశ్వరంలో ధర్నా చేస్తున్న సీపీఎం శ్రేణులు

ఏలేశ్వరం: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించిన కూటమి నాయకులు అధికారంలోకి రాగానే వాటికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం దారుణమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చెక్కల రాజ్‌కుమార్ విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు భారంగా మారనున్న స్మార్ట్‌మీటర్లను గతంలో వ్యతిరేకించిన కూటమి నాయకులు నేడు వాటిని అమలు చేయడం అన్యాయమన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం చార్జీలను విపరీతంగా పెంచిందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాకలపాటి సోమరాజు, రొంగల ఈశ్వరరావు, పిల్లా రాంబాబు, రౌతు సత్యనారాయణ, దొంగబాబు, సత్యవతి, వెంకటలక్ష్మి, మంగ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అందరికీ అన్యాయం

- మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట కో ఆర్డినేటర్ తోట నరసింహం
- సింహాద్రిపురంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీపై ప్రచారం



సింహాద్రిపురంలో కూటమి మోసాలను క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న తోట నరసింహం, రాంజీ



కొమ్మనాపల్లిలో చంద్రబాబు మోసాలపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు

కిర్లంపూడి: కూటమి ప్రభుత్వంలో ఎవ్వరికీ మంచి జరగలేదని, ప్రతిఒక్కరికీ అన్యాయమే జరిగిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ తోట నరసింహం అన్నారు. సింహాద్రిపురంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు కాలపురెడ్డి కాశీవిశ్వనాథం, నంది వెంకన్న ఆధ్వర్యంలో బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ, పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ కూటమి పాలనకు, వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారన్నారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాలు అంటూ మాయమాటలు చెప్పారే తప్పా వాటిని ఎక్కడా పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఏడాదిలోనే కూటమి పాలన పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలపురెడ్డి పాపయమ్మ, ఎంపీటీసీ నంది భాగ్యవతి, పార్టీ సీనియర్ నాయకుడు తోట బాబ్జీ, మండలాధ్యక్షుడు పెనగంటి రాజేష్, వైస్ ప్రెసిడెంట్లు పాముల చంటి, మక్కా లక్ష్మీపార్వతి, వేగి రామకృష్ణ, తోట అయ్యన్న, బీసీ సెల్ అధ్యక్షులు బేరి బాబ్జీ, రాపేటి శ్రీను, యువజన విభాగం సభ్యుడు నకిరెడ్డి సుధాకర్, మండల బీసీ సంఘం ప్రెసిడెంట్ కేవీ రమణమూర్తి, జనరల్ సెక్రటరీ అడారి మహేష్, అడబాల సుబ్బారాయుడు, ఓలేటి రాజు, జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, సాంబ శివ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మనాపల్లిలో..

తొండంగి: మండలంలోని కొమ్మనాపల్లిలో వైస్సార్ సీపీ నాయకులు శుక్రవారం 'బాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పంచాయతీ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కొయ్యా మురళి, మండల కన్వీనర్ బత్తుల వీరబాబు, వెస్.ఎంపీపీ నాగం గంగబాబు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లబ్ధిని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల యూత్ కన్వీనర్ పప్పల వెంకట్, పార్టీ నాయకులు కోన సూర్యనారాయణ, కోన బాబులు, పెదిరెడ్ల సురేష్, మురాలశెట్టి సత్యనారాయణ, ఎలిశెట్టి గిరి, బత్తిన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మకు చండీహోమం



వనదుర్గ అమ్మవారికి చండీ హోమం పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి శుక్రవారం హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి చండీ హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి ప్రసాదాలు నివేదించారు. హోమంలో 30 మంది భక్తులు పాల్గొన్నారు. కాగా సత్యదేవుని ప్రధానాలయంలో దేవేరి అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి ప్రధానార్చకుడు ఇంద్రగంటి నిర్సింహమూర్తి ఆధ్వర్యంలో, కనకదుర్గ అమ్మవారికి పరిచారకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో పండితులు కుంకుమపూజలు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తొండంగి: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గోపాలపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో జగ్గంపేట ఈఈ వీరభద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బెండపూడి , తమ్మయ్యపేట గ్రామల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రక్షాబంధన్‌కు సర్వం సిద్ధం

- నేడు రాఖీపౌర్ణమి
- నందడిగా మారిన దుకాణాలు



వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్న రాఖీలు



ఏలేశ్వరంలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఏలేశ్వరం: అన్నాచెల్లెల అనుబంధం.. జన్మజన్మల సంబంధం.. జాబిలమ్మకిది జన్మదినం.. కోటితారకల కోలాహలం అంటూ అన్నలపై చెల్లెలకు ఉండే అభిమానాన్ని సినీ కవులు వర్ణించారు. కాగా అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి(రక్షాబంధన్) వేడుకలకు సర్వం సిద్ధమైంది. అక్కాచెల్లెలు తమకు తోచిన విధంగా రాఖీలు కొనుగోలు చేసి స్వీట్లు తినిపిస్తూ సోదరులకు కడతారు. సోదరులు తమస్థాయిలో ఆడపడుచులకు బహుమతులు అందజేస్తారు. కాగా శనివారం రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని పలుదుకాణాల వద్ద వీటిని కొగుగోలు చేసేందుకు అక్కాచెల్లెలు క్యూకట్టారు. పట్టణంలోని రాఖీ దుకాణాల వద్ద శుక్రవారం సందడి నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు రాఖీ అమ్మకాలు జోరుగా సాగాయి.

ఆకట్టుకున్న రాఖీలు

కాలం మారే కొద్దీ రాఖీల తయారీలో మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు ఒకటిరెండు రకాలు మినహా పెద్దగా రాఖీలు తయారు చేసేవారు కాదు. ప్రస్తుతం రాఖీల తయారీలో పెనుమార్పులు వచ్చాయి. ఒక్కొక్క రాఖీ రూ.5 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. గతంలో పేపర్లతో తయారు చేసే రాఖీల స్థానంలో నేడు పలురకాల పొడులతో రాఖీలు తయారు చేస్తున్నారు. రాఖీలు ఆకారాలతో పాటు ధరల్లో మార్పులు వచ్చాయి. సెంటిమెంట్ పండగ కావడంతో ధరలను లెక్కచేయక సోదరీమణులు రాఖీలను కొనుగోలు చేస్తున్నారు.

ప్రత్తిపాడు: గ్రామాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది. ఆకర్షణీయమైన పలు రకాల రాఖీలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, శంఖవరం, ఏలేశ్వరం, రౌతులపూడి మండల కేంద్రాల్లోని దుకాణాల్లో రాఖీలు కొలువుదీరాయి. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో సైతం పూలు, ముత్యాలు, రంగురాళ్లు పొదిగిన ప్రత్యేక డిజైన్లలో రాఖీలు దర్శనమిస్తున్నాయి. నెమళ్లు, శంకుచక్రాలు, పక్షులు, వృక్షాలు... ఇలా పలు రకాలుగా ప్రకృతి రమణీయతను ప్రతిబింబించే ఆకృతుల్లో, చిన్న, పెద్ద సైజుల్లో రాఖీలు లభ్యమవుతున్నాయి.

ఆన్‌లైన్‌లో ఆశీస్సులు

ప్రస్తుతం ప్రపంచం ఓ కుగ్రామంగా మారిపోయింది. అన్ని పండగల శుభాకాంక్షలు వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్లలోనే జరుగుతున్నాయి. ఇందులో రక్షాబంధన్‌కు కూడా చోటు దక్కింది. ఇప్పటి వరకు కేవలం తోబుట్టువులు ఎదురుగా కలుసుకున్నప్పుడు మాత్రమే ఈ సంబరాలు జరిగే పరిస్థితి ఉండేది. కానీ నేడు.... ఎక్కడున్నా, ఎలా ఉన్నా, సెల్‌ఫోన్ ద్వారా ఎస్ఎంఎస్‌లు పంపుకోవచ్చు. కంప్యూటర్‌లో ఒక్క క్లిక్‌తో రక్ష కట్టేయవచ్చు... ఆశీస్సులు అందుకోవచ్చు.